# ఉయ్యాలలో మురిసిన బాల్యం

మనిషి జీవితం చాలా గొప్పది. ప్రముఖ కవి షేక్స్పియర్ చెప్పినట్లు మనిషి జీవితాన్ని ఏడు దశలుగా విభజించవచ్చు. అందులో బాల్యదశ అమూల్యం. ప్రతి వ్యక్తికి బాల్యం అపురూపం. బాల్యాన్ని అనుభవించడం అంటే స్వేచ్ఛగా ఆటపాటలతో గడపడం. ఏ వ్యక్తి అయితే బాల్యంలో హాయిగా గడుపుతాడో ఆ వ్యక్తి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగగలడు. బాల్యం అనే పునాది భవిష్యత్తులో జీవితమనే భవనానికి మూల స్తంభం అవుతుంది . బాల్యం అనుభవించని జీవితం నిరర్థకం అన్నారు పెద్దలు. అటువంటి బాల్య దశ అటు కుటుంబంలోనూ, ఇటు పాఠశాలలోనూ కొనసాగుతుంది. అటువంటి బాల్యాన్ని నిండారా అనుభవించడానికి విద్యార్థులకు పాఠశాలలే తావులవుతాయి. ఉపాధ్యాయులే వారికి దిశా నిర్దేశం చేసే విధంగా బాల్యం రూపొందించబడుతుంది. అటువంటి బాల్యం బంగారు లోకం కావడానికి రచయితలైన ఉపాధ్యాయులు బాలల కొరకు కథలు, గేయాలు రాస్తున్నారు. బాల గేయాలు రాయాలంటే బాల్యంలోకి వెళ్లి మురిసిపోవాలి. తిరిగి మనసుకు తాకుతున్న ప్రతి సన్నివేశాన్ని ఒడిసిపట్టి ,పదాల వరుస కట్టి , లయబద్ధంగా పా డేటట్టు ,బాలల మనసుకు నచ్చేటట్టు నగీషీలు అద్దాలి. చూపుకు చిక్కిన అంశాలు, బాల్యపు తీపి జ్ఞాపకాలు, వర్తమానపు జాగ్రత్తలు, భవిష్యత్తు-కు పునాదులు వేస్తూ అలరించే గేయాలు రాసిండు ఉపాధ్యాయుడు, బాలసాహితీవేత్త అయిన కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి (కోబురె).




బాల సాహిత్యంలో ఉపాధ్యాయ వృత్తి తో పాటు బాలల కొరకు నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి బుచ్చిరెడ్డి. గత 20 సంవత్సరాలుగా పిల్లల కోసం అనేక కథలు, కవితలు, గేయాలు, పుస్తక సమీక్షలు రాస్తున్నారు. మార్గదర్శి, మొలకలు, బంతిపూలు, బహుమతి వంటి పిల్లల కథల పుస్తకాలు రాయడం జరిగింది. ఆయన ఇటీవలనే బాల్యాన్ని మురిపించే విధంగా "ఊగుతున్న ఉయ్యాల" బాలగేయాల సంపుటిని ఆవిష్కరించడం జరిగింది. బడికి రాకముందు ఉయ్యాలలో బాలలు ఎంత స్వేచ్ఛగా ఉన్నారో, అంతే స్వేచ్ఛగా బడికి వచ్చినంక కూడా బడి అనే ఉయ్యాలలో ఊగుతున్నట్లే ఎంతో సంతోషంగా బాల్యం గడపాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలన్న ఆశయంతో ఈ పుస్తకానికి "ఊగుతున్న ఉయ్యాల" అని పేరు పెట్టడమే ఒక ఆకర్షణ. ఈ పుస్తకంలోని ప్రతి గేయం ఏదో ఒక అంశంపై రాసిందే. పిల్లలు చదువుకోడానికి అలతి, అలతి పదాలతో చక్కటి లయబద్ధంగా పిల్లలు నాలుక మీద పాడుకునే విధంగా ఉన్నాయి. మనం ఏ శుభకార్యం మొదలుపెట్టినా మొదట వినాయక పూజతో చేస్తాం. అందుకనే ఇందులో మొదటగా దండాలయ్య అనే గేయంలో వినాయకుని గురించి జై జై గణేశా అంటూ పిల్లలు చక్కగా పాడుకునే విధంగా రాశాడు. అదేవిధంగా బాలలం అనే గేయంలో "బాలలం బడి పిల్లలం/ అమ్మా నాన్నల ముల్లెలం / లేత గులాబీ పువ్వులం/ రోజూ చిందే నవ్వులం/ గాంధీ నెహ్రూ వారసులం.... భారతమాత బిడ్డలం/ రేపటి తరం వారసులం " అంటూ నిత్యం బాలలు గర్వంగా పాడుకునే విధంగా ఉంది. రోజు ఆచరించే దినచర్య"గురించి గేయంగా మార్చి అమ్మ ప్రేమను రంగరించి గోరుముద్దులతో సుద్దులు ఎంత బాగా చెప్పిండో .ఈ గేయం పాడుకుంటే విద్యార్థులు తెలియకుండానే క్రమశిక్షణ గల జీవన బాట వేసుకుంటారు. రచయిత ఆశించినట్లుగానే ఆనందాన్ని పొందుతారు అనడంలో సందేహం లేదు .తండ్రిగా, తాతగా ,ఉపాధ్యాయుడిగా దేశభక్తి గేయం లో పొందుపరిచి ,పిల్లలతో పాడించి ,భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కవి బుచ్చిరెడ్డి బాధ్యతగా భావించాడు అనిపించింది.

"ఆకులం"గేయంలో "ఆకుల మండి ఆకులం /ఆరోగ్యాన్ని ఇస్తాము/ ఏ కులము మాకు లేదు" అంటూ సైన్స్ ను అంతర్లీనంగా చేర్చి ,ప్రతిరోజు పిల్లలు చూస్తున్న ఆకుల ప్రయోజనాన్ని చెప్పి ప్రకృతి వైద్యుడిగా సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆశిస్తాడు రచయిత.

బాల్యంలో బాగా ఇష్టమైన వాహనం"సైకిల్". దీన్ని తొక్కుతూ భలే ఎంజాయ్ చేయని వారు ఎవరూ ఉండరు. చిన్నతనములో సైకిల్ తొక్కని బాల్యమే లేదు అంటే అతిశక్తి కాదు . అటువంటి సైకిల్ ప్రత్యేకతను తెలుపుతూ గిల్లకు ముళ్ళు దిగితే/ తుస్సుమని ఆగును" అంటూ ముగింపులో భలే హాస్యాన్ని నింపి నవ్విస్తాడు కవి బుచ్చిరెడ్డి . భలే ఉంటుంది ఈ గేయం. ఏముందో చెప్పమంటారా అలా చెప్పను .మీరు చదివి ఆనందించండి.

అందమైన అందని "చందమామ" నేలకు దిగివస్తే
అమ్మ ముద్దులు ఇప్పిస్తా/ఎర్రకోట చూపిస్తా/తాజ్ మహల్ తాకిస్తా/మామా ఓ చందమామ/దిగిరావా ఓపాలి

అని ఎంత ప్రేమగా పిలుస్తాడో. ఈ గేయం విన్న చందమామ ఆనందంతో దిగివచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ చందమామ గేయాన్ని నాకు నచ్చినట్టు ట్యూన్ చేసి పాడుకుంటుంటే ఎంత హాయిగా ,ఆనందంగా ఉందో. మరి మీరు పాడుకోవాలంటే కోబురె పుస్తకం అందుకొని గేయాల ఉయ్యాలలో ఊగుతూ బాల్యాన్ని ఆస్వాదించాల్సిందే

"బాలలం"గేయంలో బాల్యపు ప్రతి జ్ఞాపకాన్ని అక్షరీకరించి "కులమత భావన కూల్చేద్దాం / సమతా మమతా పంచేద్దాం అంటూ ఎన్నో విషయాలను గేయం ద్వారా భావిభారతం ఎలా ఉండాలో చెప్తాడు. ఈ గేయం పిల్లలను ఆలోచింపజేసి ఆచరింప చేస్తుందని నా ఆశ. రచయిత ఆశ కూడా అదే అనుకోండి.

"నల్లగొండ" అనే గేయంలో జిల్లా గొప్పతనాన్ని గడ్డ పెరుగుతో కలిపి తినిపిస్తాడు, తినిపించడమే కాదు వినిపిస్తాడు కూడా."కంప్యూటర్ పిల్లలం"ద్వారా కొత్త చరిత్ర రాయిస్తాడు. "పేరు వస్తది" గేయాన్ని పిల్లలు మస్తుగా ఇష్టపడతారు నవ్వుకుంటారు. "దేనికి" అనే గేయం బాలల బాధ్యతను నొప్పించక మెప్పిస్తూ అవును కదా అన్నట్లు...ఏం చక్కగా పాడుకునేట్లు చేస్తదో.

ఇక నాకు అన్నిటికంటే బాగా నచ్చింది నవ్వుకున్నది "కొంటె పోరడు" గేయం. ఈ గేయాన్ని ప్రతి విద్యార్థి ఇష్టపడతడు, పాడుకుంటాడు, నవ్వుకుంటాడు .కుక్కలతో ప్రేమగా ఉంటాడు .అదేందో చెప్పొచ్చుగా అనుకుంటున్నారా? నో... నో... చెప్పనుగా. మీరే చదవాలి పాడాలి ఆనందించాలి.

ఎండలు బాబోయ్, నాకిష్టం, రాఖీ పండుగ, బతుకమ్మ, పిల్లి మల్లి, గురువు, మా బడి, ఓటు, దోమల బెడద ఇలా 52 గేయాలతో ఈ పుస్తకం మన ముందుకు వచ్చింది. ఈ గేయాలతో జ్ఞానం ,ఆనందం, ఆదర్శం ,బాధ్యత ,జాగ్రత్తలు అంతర్లీనంగా దాచి "పంతులై నిలిచాడు/కోట్ల డబ్బులు లేనోడు "మన కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి (కో బు రె)అని తన ఆర్థిక పరిస్థితి కూడా వివరించి చెబుతాడు. సాహిత్య సృజనే తన అలవాటు అని నిర్భయంగా ప్రకటిస్తాడు. డబ్బుల కోసమే కాదు మనిషి బ్రతికేది ఆనందం కోసం కూడా బతకాలి అంటాడు.

నేను ఒక మంచి పుస్తకం చదివానున్న తృప్తి, గాయకుడిని కాకున్నా పాడుకున్ననన్న ఆనందం నా మనసులో కలిగింది. అసలు ఈ పుస్తకాన్ని తాకగానే తెలియని ఆనందం కలుగుద్ది. వడ్డేపల్లి వెంకటేష్ చిత్రకారుడు వేసినా ముఖచిత్రం పిల్లలను ఆకర్షించే విధంగా ఉంది. అంతేకాదు ప్రతి గేయానికి సంబంధిత చిత్రం గీయబడింది. ఈ గేయాలు చదువుతున్నంతసేపు మన బాల్యంలోకి తొంగి చూసినట్లే ఉంటది. ఈ పుస్తకానికి ముందుమాట రాసిన పత్తిపాక మోహన్, డీకే చదువుల బాబు, వురిమల్ల సునంద, డాక్టర్ సిరి, డాక్టర్ హారిక సందేశాలను చదివితే ఈ పుస్తకం గొప్పతనం ఎంతటిదో అవగాహన అవుతుంది. నాకే కాదు ఈ పుస్తకం చదివిన ప్రతి విద్యార్థిలో, ఉపాధ్యాయుడులో ఎవరిలోనైనా సంతోషం కలయిక మానదు. బడి పిల్లలకు ఈ మాధుర్యాన్ని అందిస్తాను. ఆచరించి ఆదర్శంగా ఎదిగేలా కృషి చేస్తాను. "ఊగుతున్న ఉయ్యాలలో మురిసిన నా బాల్యాన్ని మళ్లీ మళ్లీ తడిమి తడిమి పాడుకుంటాను " అనే విధంగా "ఊగుతున్న ఉయ్యాల "పుస్తకం చదివినంక అనిపిస్తది.

ఈ గేయాలు పాడుతుంటే అయ్యింది నా మనసు హుషారు. విద్యార్థులలో కూడా బాషా నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ గేయాలు దోహదపడతాయి. ఎంతో ప్రేమతో బుచ్చిరెడ్డి రాసిన ఊగుతున్న ఉయ్యాల బాలగేయాల పుస్తకాలను ప్రతి పాఠశాలకు చేరేలా ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయాలని, ఇటువంటి పుస్తకాలు భవిష్యత్తులో మరెన్నో రాయాలని అవన్నీ పిల్లలకు చేరువ కావాలని ఆశిస్తున్నాను.



- సయ్యద్ షఫీ,
తెలుగు ఉపాధ్యాయుడు
బాల సాహితీవేత్త, ఖమ్మం జిల్లా,
ఫోన్ : 9949273063

# మళ్ళీ.. అణుబాంబు పడితే
## ఊహకందని విధ్వంసమే



దేశాల మధ్య వైరం అంతులేని విధ్వంసం..ప్రాణ నష్టం.. పర్యావరణ ధ్వంసం సంభవించే దిశగా ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నట్లుగా కనిపిస్తున్నాయి. ఒకవైపు రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇంకో వైపు పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష ఏకపక్ష యుద్ధం. ఇప్పుడు ఇజ్రాయిల్ ఇరాన్ ల మధ్య తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతలు,వాటి మధ్య జరుగుతున్న భయంకర దాడులు, ప్రతిదాడులు చూస్తుంటే మరో అణు విస్ఫోటనం జరుగుతుందో, ఏమో అన్న అనుమానం, భయం కలుగుతున్నాయి. ఇజ్రాయిల్ ఇరాన్ ల మధ్య మొదలైన ఘర్షణ ఇంకా తీవ్ర రూపును దాల్చే పరిస్థితులే కనిపిస్తున్నాయి. రెండూ అణుబాంబులు కలిగిన దేశాలే. రెండు దేశాలూ ఒక దానిపై ఒకటి తీవ్రమైన ప్రతీకారంతో రగిలిపోతున్నాయి. ఉద్రిక్తతలు మరింత ముదిరిపోయి, విషమించి, అదుపు తప్పి, అణు బాంబుల ప్రయోగానికి దారితీస్తాయో ఏమో అనే భయం కలుగుతున్నది. ఇరాన్ అణు స్థావరంతోసహా అనేక చోట్ల ఇజ్రాయిల్ ఇప్పటికే తీవ్రమైన దాడులకు పాల్పడింది. ఆ దాడిలో ఇరాన్ ముగ్గురు అత్యున్నత మిలిటరీ అధికారులు, పలువురు ప్రఖ్యాత అణు శాస్త్రవేత్తలను ఇరాన్ కోల్పోయింది. అనేక యుద్ధ స్థావరాలు దెబ్బతిన్నాయి. దీంతో ఇరాన్ సుప్రీమ్ ఆయతుల్లా ఖమేనీ ఇజ్రాయిల్ ను అత్యంత తీవ్రంగా హెచ్చరించారు. ఈ ఉద్రిక్తతలను చల్లార్చే ప్రయత్నాలు చేయవలసిన అంతర్జాతీయ సమాజం నిజాయితీగా ఆ ప్రయత్నాలు చేయడం లేదు. అమెరికా అధ్యక్షులు ఒక వైపు శాంతి సుద్దులు చెబుతూనే ఇజ్రాయిల్ కు తాము సరఫరా చేసిన అత్యాధునిక ఆయుధ శక్తి ప్రయోగ పరిణామాలను వివరిస్తూ ఇరాన్ ను మరింత రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారు.

అంటే ఇజ్రాయిల్ చేసిన దాడులను ఆయన ఒక విధంగా సమర్థిస్తున్నట్లుగానే కనిపిస్తున్నది.

అంటే ఉద్రిక్తతలను చల్లార్చే ఉద్దేశ్యం ఆ మాటల్లో వినిపించడం లేదు. యుద్ధం నిలిపివేసి శాంతిని పునరుద్ధరించాలన్న కోరిక, నిజాయితీ ఆ మాటల్లో కించిత్తు కూడా లేదు. ఈ మాటల ప్రకారం ఇరాన్ పై జరిగిన దాడుల పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తున్నట్లుగా అనిపిస్తున్నది. రష్యా కూడా రెండు దేశాలకూ ఏవో నీతి సూక్తులు చెబుతున్నది కానీ దానిలో కూడా నిజాయితీ లేదు. నిజానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు ,రష్యా అధ్యక్షుడు పుతిన్ లకు ఇలాంటి శాంతి మాటలు చెప్పే అర్హత ఎక్కడిది ? పాలస్తీనాపై రెండేళ్లుగా ఇజ్రాయిల్ చేస్తున్న అన్యాయపు, అమానుష యుద్ధాన్ని సమర్థిస్తూ, ప్రోత్సాహిస్తున్న అమెరికాకు,నాలుగేళ్లుగా ఉక్రెయిన్ పై యుద్ధం చేస్తున్న రష్యాకు ఇతరులకు నీతులు చెప్పే అర్హతలు ఎలా ఉంటాయి?

80 యేళ్లక్రితం జరిగిన తొలి అణు విస్ఫోటనాన్ని ,దాని భయంకర ఫలితాన్ని ప్రపంచం చూసింది.

జపాన్ లోని హిరోశిమా, నాగసాకి నగరాలపై అమెరికా వేసిన అణు బాంబుల విధ్వంసాన్ని ప్రపంచం ఇప్పటికీ మరచి పోలేదు. అది తొలి అణు బాంబు ప్రయోగం. మానవ జాతి పాలిట అది ఒక పెను విషాదం. నాడు అమెరికా సృష్టించిన ఈ అణు విలయం ఫలితాలను ఆ రెండు నగరాలు ఇప్పటికీ అనుభవిస్తూనే ఉన్నాయి. నాడు ఒక్క అమెరికా మాత్రమే అణు శక్తిగా ఉండేది. ఇప్పుడు అనేక దేశాల్లో అణు బాంబులు ఉన్నాయి. పెహల్గాంలో ఉగ్రదాడి తరువాత ఇండియాను పాకిస్తాన్ అణు బ్లాక్ మెయిల్ చేసిన సంగతిని ఇక్కడ గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు యుద్ధాలు చేస్తున్న రష్యా, ఇజ్రాయిల్, ఇరాన్ ల వద్ద అనేక అణు బాంబులున్నాయి. వాటిని ఎప్పుడెప్పుడు ప్రయోగించాలన్న క్షుద్రమైన అత్యుత్సాహం ఆ దేశాల నేతల నోట ఇప్పటికే చాలా సార్లు విన్నాం. అంతే కాదు మొత్తం 30 దేశాల వద్ద కుప్పలు తెప్పలుగా అణుబాంబులున్నాయి.తెలిసిన లెక్క ప్రకారమే ఈ దేశాల వద్ద 12,331 అణుబాంబులున్నాయి.తెలియని బాంబుల లెక్క ఎంతో. వాటిని ఎప్పుడెప్పుడు పేల్చివేద్దామా అని ఈ యుద్ధ పిపాసులు వేచి చేస్తున్నారు. అదే నిజమైతే హిరోశిమా, నాగసాకిలపై అణుబాంబుల విలయానికి మించి ఎన్నో వందల రెట్లు ఎక్కువగా మహా ప్రళయాన్నే సృష్టించి, మహా విషాదాన్ని మన ముందు నిలిపే ప్రమాద సూచనలు కనిపిస్తున్నాయి. ఈ యుద్ధ పిపాసుల మాటలు నిజరూపు దాల్చకూడదని, అలా మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీయకూడదని కోరుకుందాం.

- గందె గోవర్ధన్

# ఆ పిట్ట కొంచెం..కూత ఘనం..
## శక్తివంతం కూడా..




అది పిట్ట ఏమీ కాదు.. ఒక చిన్న మానవ జాతి సమూహం.. అదే యూదు జాతి. జ్యూ, యూదు, యెహుదీలు అని వారిని పిలుస్తారు. అది ఒక మతం. తమది అత్యంత పురాతన మతం అనేది వారి విశ్వాసం.

అత్యంత తెలివైన జాతి అని కూడా వారు భావిస్తారు. ఇప్పుడు భూమిపై ఉన్న మొత్తం మానవ జనాభా 780 కోట్లలో వారి సంఖ్య కేవలం కోటిన్నర మాత్రమే. అంటే మొత్తం మనుషుల్లో ఒక నలుసంత కూడా కాదు.

అంటే భూమిపై అది అత్యంత అల్ప సంఖ్యాక మానవ జాతి అన్నట్లు.

కానీ..ప్రపంచంలోని అనేక కీలక ఉత్పాదక, వ్యాపార, వాణిజ్య రంగాలను ఆ జాతి వ్యక్తుల



గుప్పిట్లో ఉన్నాయి. ముఖ్యంగా ఆయుధ ఉత్పత్తి రంగం [అత్యాధునిక తుపాకులు, మారణాయుధాలు, మిసైల్స్, యుద్ధ ట్యాంకులు,యుద్ధ విమానాలు]లో వారి పాత్ర కీలకం మైనది. తరువాత విద్యుత్ ఉత్పత్తి సాధనాల ఉత్పత్తిలో కూడా వారిది ప్రధాన పాత్ర. బ్యాంకింగ్ రంగంలో సైతం వారి పాత్ర పెద్దదే. ఆధునిక ప్రపంచంలో తొలి బ్యాంక్ మొదలు పెట్టింది ఆ జాతి వ్యక్తే.మార్కెట్ ప్రపంచం కదా. అందుకే ఆ జాతి వాళ్లు అనేక దేశాల విధాన నిర్ణయాలను తీవ్రంగా ప్రభావితం చేయగల శక్తి వారి సొంతం.

శక్తి కలిగిన వారు మాత్రమే కాదు ఇప్పుడు ఆ పాత్రను విశేష స్థాయిలో పోషిస్తున్నారు కూడా. అమెరికా, పలు యూరోపియన్ దేశాల దేశీయ, విదేశీ విధానాలను ఆ జాతి వ్యక్తులు నిర్దేశిత కలుస్తున్నారు కూడా. ఆయా దేశాల వార్షిక బడ్జెట్లను కూడా ఈ జాతికి చెందిన వ్యాపారులు నిర్దేశిస్తారు.

అంటే ఈ జాతి వ్యక్తుల శక్తి ఎంత పెద్దదో ఊహించవచ్చును.పాలస్తీనాపై రెండేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం ఆ జాతి నేతృత్వంలోని ఇజ్రాయిల్ సర్కారు చేస్తున్నదే. బడులు ,గుడులు, పిల్లలు, స్త్రీలపై అత్యంత క్రూరమైన అమానుష దాడులు చేస్తూ కొనసాగుతున్న సంగతి మొత్తం ప్రపంచం గుడ్లు అప్పగించి చూస్తున్నది.అది ఒక జాతి హననం[Genocide] లాంటి దుర్మార్గమైన యుద్ధం అని అంతర్జాతీయ సమాజం నెత్తి, నోరు బాదుకుంటున్నది. అనేక దేశాల్లోని విద్యార్థి, యువజన లోకం, పౌర సమాజం వీధుల్లోకి వచ్చి పెద్ద యెత్తున నిరసనలు తెలుపుతున్నది.ఆ క్రూరమైన ఈ యుద్ధంలో అమాయక పసి పిల్లలు, స్త్రీల ఆర్తనాదాలు అంతర్జాతీయ ఆధిపత్య శక్తులకు వినిపించడం లేదు. వినిపించినా పట్టించుకోవడం లేదు అని చెప్పడం సరైన మాట అవుతుందేమో.అంతే కాదు..

నాటో [నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్] లో ఉక్రెయిన్ ను చేర్చుతానని రష్యా నియంత పుతిన్ ను కవ్వించిన కారణంగా రష్యాఉక్రెయిన్ ల మధ్య యుద్ధం మొదలైంది.నాలుగేళ్లుగా ఎడతెరపి లేకుండా కొనసాగుతున్న ఈ యుద్దానికి కారకుడైన జెలెన్స్కీ కూడా యూదు జాతయుడే. అత్యంత ప్రతిభా వంతులు, ప్రభావశీలురు అయిన అనేక మంది మేధావులు ఈ జాతిలో జన్మించిన వారే.

ప్రపంచానికి సమతా సిద్ధాంతాన్ని పరిచయం చేసిన కార్ల్ మార్క్స యూదు జాతీయుడే.

ఆధునిక ప్రపంచంలో అనేక నూతన ఆవిష్కరణలకు మూల సూత్రాన్ని ప్రసాదించిన ఆల్బర్ట్ ఐన్స్టీన్ కూడా యూదు జాతీయుడే.వీరే కాదు ఇంకా అనేక మంది ప్రపంచ విశిష్ట వ్యక్తులు కూడా ఈ జాతీయులే.

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా భావించే నోబెల్ ప్రైజులు పొందిన వారిలో ఈ జాతీయుల సంఖ్య పెద్దదే.అనేక రంగాల్లో ఈ జాతి వ్యక్తుల పాత్ర కీలకమైనది, విశిష్టమైనది, ప్రశంసనీయమైనది అని చెప్పాలి. అందువల్ల ఈ పిట్ట కూత ఘనమైనది. శక్తి వంతమైనది. ప్రభావశీలమైనది.